# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 7

బుధవారం, మే 14, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## మే 31 వరకు ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు పొడిగింపు

హైదరాబాద్ మే 13 : లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 3వ తేదీతో ముగిసిన గడువును మే 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రకటించిన ప్రభుత్వం.. ఎల్ఆర్ఎస్‌పై రాయితీ గడువును తొలుత మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత దాన్ని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత మే 3 వరకు పొడిగించింది. తాజాగా మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది.సాంకేతిక సమస్యలు తలెత్తడం, ప్రజల నుంచి స్పందన లేకపోవడం తదితర కారణాలు పథకం అమలుకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో రాయితీ గడువును మళ్లీ మళ్లీ పొడిగిస్తున్నట్టు తెలిసింది. 2020లో ప్రారంభమైన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కింద 25.67 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40 శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.అయితే 5.19 లక్షల మంది మాత్రమే ఏప్రిల్ 30 నాటికి చెల్లింపులు పూర్తి చేశారు. ఈ పథకం ద్వారా రూ.20,000 కోట్ల ఆదాయాన్ని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది.

## ఇక ఏ ప్రభుత్వ పదవీ చేపట్టను

### జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టీకరణ



దిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సంజీవ్ ఖన్నా మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఇక మరే ప్రభుత్వ పదవినీ చేపట్టబోనని సుప్రీంకోర్టు ఆవరణలో విలేకరులతో ముచ్చటిస్తూ స్పష్టం చేశారు. ఆయనకు సుప్రీంకోర్టులో ఘనమైన వీడ్కోలు లభించింది. ఈ క్రమంలో ఏర్పాటైన వీడ్కోలు ధర్మాసనానికి ఆయన నేతృత్వం వహించారు. తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సంజయ్ కుమార్‌లు అందులో సభ్యులుగా ఉన్నారు. జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఒక గొప్ప ప్రధాన న్యాయమూర్తిగా నిలిచిపోతారు. ప్రజల మౌలిక హక్కులకు, స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తారు అని జస్టిస్ ఖన్నా ఈ సందర్భంగా అన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో పెరిగిపోతున్న అసత్య తత్వాన్ని ప్రస్తావిస్తూ న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ జస్టిస్ ఖన్నా పనితీరును, హార్దికమైన ఆయన వ్యవహార సరళిని ప్రశంసించారు. అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తదితరులు ఈ సందర్భంగా ప్రసంగించారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ సంజీవ్‌ఖన్నా గత సంవత్సరం నవంబరు 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు.

### న్యాయరంగానికి సేవలు కొనసాగిస్తా

పదవీ విరమణ నేపథ్యంలో న్యాయ రంగానికి సేవల్ని కొనసాగిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు. వీడ్కోలు కార్యక్రమం అనంతరం సుప్రీంకోర్టులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. "న్యాయవాదిగా, న్యాయమూర్తిగా నా రెండు ఇన్నింగ్సులు ముగిశాయి. ఇక మూడో ఇన్నింగ్సులో న్యాయరంగానికి సేవలందించే మరో పని చేపట్టబోతున్నాను" అని ఆయన అన్నారు. అయితే తానేం చేయనున్నదీ ఆయన వివరించలేదు.

# భారత్ వెనక్కి తగ్గదు...

## మారణహోమం చేసి తీరతాం

### ఆపరేషన్ సిందూర్‌తో లక్ష్మణరేఖ గీశాం.. ఇక ఉగ్రదాడులకు జవాబు పక్కాగా ఉంటుంది

**మన సైనిక స్థావరాలను ఏమీ చేయలేకపోయారు**

**భారత్ శాంతికాముక దేశం**

**ఆదంపుర్ ఎయిర్‌బేస్ నుంచి మోదీ స్పష్టీకరణ**

**అక్కడికి ఆకస్మికంగా వచ్చిన ప్రధాని**

శ్రీనగర్,మే 13: పరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన భారత క్షిపణుల ఖచ్చితత్వం , సామర్థ్యం కారణంగా భారతదేశం పాకిస్తాన్ సైన్యాన్ని వారి స్వంత గడ్డపై దుమ్ము దులిపిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. పాకిస్తాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులు ఇచ్చిందన్నారు. ప్రధానమంత్రి మోదీ హఠాత్తుగా అదంపూర్ ఎయిస్ బేస్‌కు వెళ్లారు. తాము ఉదంపూర్ ఎయిర్ బేస్ ను ధ్వంసం చేశామని పాకిస్తాన్ ప్రకటించుకుంది. అక్కడ ఉన్న ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ %ా% 400 ను ధ్వంసం చేశామని చెప్పుకుంది. కానీ అవి చెక్కు చెదరలేదని మోదీ పర్యటనతో తేలిపోయింది. రక్షణ శాఖకు చెందిన విమానం ఎయిర్ బేస్ లో ల్యాండ్ అయిది. అలాగే మోదీ ప్రసంగించేటప్పుడు బ్యాక్ గ్రౌండ్ లో ఎస్ 400 కనిపించింది. ఇదంతా వ్యూహాత్మకంగా చేశారని ..పాక్ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టడానికి ఇలా ప్లాన్ చేశారని భావిస్తున్నారు. మరో వైపు ఉదం పూర్ తో సైనికులతో మోదీ సరదాకా గడిపారు. ప్రసంగరోల భారత సాయుధ దళాలను ప్రశంసిస్తూ "మీరు వారిపై నేరుగా దాడి చేశారు. మీరు ప్రధాన ఉగ్రవాద స్థావరాలను నాశనం చేశారు. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు తుడిచిపెట్టేశారు. వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు" అని ప్రశంసించారు. పాకిస్తాన్ డ్రోన్‌లు, UAVలు, విమానాలు, మిస్సైళ్లను భారతదేశ శక్తివంతమైన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విఫలమయ్యాయని మోదీ హైలైట్ చేశారు. అదంపూర్ ఎయిర్ బేస్‌తో సహా ఇతర ఎయిర్ బేస్‌లపై పాకి స్తాన్ బహుసార్లు దాడి చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఈ దాడులు చేయలేకపోయారని గుర్తు చేశారు. దేశంలోని అన్ని ఎయిర్ బేస్‌ల నాయకత్వానికి మరియు ప్రతి ఎయిర్ వారియర్‌కు హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు. "మీ శౌర్య కథలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. భారత సైన్యం, వైమానిక దళం మరియు నావికా దళ సైనికులకు నా సెల్యూట్" అని మోదీ అన్నారు. భారత సైనికులు "భారత్ మాతా కీ జై" అనే నినాదాన్ని యుద్ధభూమిలో , మిషన్‌లలో గట్టిగా పలికినప్పుడు, శత్రువుల గుండెలు కంపించాయని మోదీ అన్నారు. భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదన్నారు. ఇది ప్రతి సైనికుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసే ప్రతిజ్ఞ అని తెలిపారు. మేము ఇంట్లోకి చొచ్చుకొని మారణ హోమం చేస్తాము, శత్రువుకు తప్పించుకునే ఒక్క అవకాశం కూడా ఇవ్వము అని మోదీ గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఆధారపడిన పాకిస్తాన్



సైన్యాన్ని భారత సైన్యం, వైమానిక దళం , నావికా దళం ఓడించాయని మోదీ సంతృప్తి వ్యక్తం చేసారు. "మా డ్రోన్‌లు శత్రు కోట గోడలను ధ్వంసం చేసినప్పుడు, మా మిస్సైళ్లు ఝుంకార శబ్దంతో లక్ష్యాన్ని చేరుకున్నప్పుడు,

- మిగతా 2వ పేజీలో





# చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్

### చార్మినార్ చెంత సుందరీమణుల సందడి

### లాడ్‌బజార్‌లో షాపింగ్..

### చౌమొహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్



హైదరాబాద్, మే 13 : మిస్ వరల్డ్ లో పాల్గొనడానికి వచ్చిన 109 దేశాల కంటెస్టెంట్స్ మంగళవారం నాడు ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్ద హెరిటేజ్ వాకింగ్ చేశారు. దాదాపు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకునే 109 దేశాల సుందరిమణులకు పాత బస్తీలో పాపులర్ అయిన మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలికారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహిస్తారు. అనంతరం చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో వివిధ రకాల గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ నిర్వహించారు. హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కనహయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కె ఆర్ కాసత్, జాజు పెరల్స్ ఏ హెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చీబే వాలే దుకాణాల్లో షాపింగ్ నిర్వహించారుగాజులు తయారు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు, అనంతరం సుప్రసిద్ధ చౌహన్లా ప్యాలెస్ లో ఏర్పాటుచేసే విందుకు హాజరయ్యారు. మిస్ వరల్డ్ కంటెస్టంట్లకు మెహేంది వేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు అదేవిధంగా నిజామి సాంప్రదాయ దుస్తులను కూడా దరించడానికి ఏర్పాటు చేశారు. దీనితోపాటు రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే సినిమాలను ప్రదర్శించారు

చౌహన్లా ప్యాలెస్ లో నిజాం హ ప్రోగ్రాంహయంలో ఉపయోగించిన యుద్ధ ఆయుధాలు, గృహోపకరణ సామాగ్రి, నిజాం నవాబులు ఉపయోగించిన వివిధ రకాల వస్తువులు, ఓల్డ్ సిటీ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఫోటో ప్రదర్శనలు మిస్ వరల్డ్ కంటెస్టర్లు తిలకిస్తారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు.



## తెలంగాణను పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది**

**కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ మాత్రమే ఎదుర్కొంటుంది**

**ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్న కేటీఆర్**

**ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కీలక సమావేశంలో కేటీఆర్ కామెంట్స్**

ప్రజాపాలన పేరుతో అధికారంలో వచ్చి ప్రజల్ని అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అంతానికి ఆరంభం మొదలైందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సర కాలంలోనే ప్రజల్లో ఇంత వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాన్ని తాను ఇప్పటివరకు చూడలేదన్నారు. అనుభవలేమి, మోసం, అత్యాశ, అందినకాడికి దోచుకోవడం అనే లక్షణాలు పుష్కలంగా ఉన్న రేవంత్ సర్కార్ తో తెలంగాణ అభివృద్ధి రెండు దశాబ్దాలు వెనక్కి పోయిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో హైదరాబాద్ లో సమావేశం అయిన కేటీఆర్, ప్రజల్లో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకతకు అనుగుణంగా ఎక్కడికక్కడ పార్టీ కార్యక్రమాలను రూపొందించుకోవాలన్నారు.

రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విస్తృత పోరాటాలు చేస్తుందన్నారు. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యచరణ ఉండబోతుందన్నారు. ఇంతేకాదు నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వడంతో పాటు ఇటీవల వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలను ప్రారంభిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం అన్న కేటీఆర్, ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాల్ని, అవినీతిని ప్రజల్లో బయటపెడతాం అన్నారు. ప్రజలను మోసం చేస్తూ, వేధిస్తుంటే

- మిగతా 2వ పేజీలో



## కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తా: హరీష్ రావు

హైదరాబాద్ మే 13: కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. "కెసిఆర్ మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తా" అని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ ఇచ్చారు.

# తెలంగాణను పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఊరుకోమన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోరాటాలకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

**తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద బహిరంగ సభ అభినందనలు**

రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీ సభగా ఎల్కతుర్తి మీటింగ్ నిలిచిపోతుందన్న కేటీఆర్, ఈ విజయానికి కారణమైన ప్రతీ కార్యకర్తకు, నేతకు కృతజ్ఞతలు తెలిపారు. పకడ్బందీ ప్రణాళిక, క్రమశిక్షణ, ప్రజల్లో బీఆర్ఎస్ పై ఉన్న అంతులేని అభిమానానికి ఎల్కతుర్తి సభనే నిదర్శనమన్నారు. ఎల్కతుర్తి బహిరంగ సభ తర్వాత రాష్ట్ర రాజకీయాల దిశ మారిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

"ఇప్పుడైనా, ఎప్పుడైనా రాష్ట్ర రాజకీయాలకు కేంద్రబిందువు బీఆర్ఎస్సే. సభ తరువాత ప్రజల్లోనూ కార్యకర్తల్లోనూ ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం కలిగింది" అని కేటీఆర్ అన్నారు. ఏనాటికైనా తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అన్న సంగతి సభతో మరోసారి నిరూపితం అయిందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మాట్లాడారు. పార్టీ 25 సంవత్సరాల సంబురాన్ని వరంగల్ గడ్డపై నిర్వహించే అవకాశం తమకు ఇచ్చినందుకు కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. అన్ని విషయాల్లో తమకు దిశా నిర్దేశం చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. సభ నిర్వహణలో భాగం అయిన నేతలతో కలిసి కేటీఆర్ భోజనం చేశారు.

## ముగ్గురు ఉగ్రవాదులను లేపిసిన ఆర్మీ

శ్రీనగర్, మే 13 : జమ్ముకశ్మీర్‌లోని షోపియాన్‌లో ఉగ్రవాదుల కదలికలు గుర్తించిన భారత బలగాలు అప్రమత్తమయ్యాయి. షోపియాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని సమాచారం. షోపియాన్‌లోని కెల్లర్ అడవి ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సమయంలో టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. దాంతో అప్రమత్తమైన బలగాలు ఎదురుకాల్పులు జరపగా కొందరు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. షుక్రూకెల్లర్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టగా భద్రతాబలగాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఉగ్రవాదుల కాల్పులను తిప్పికొడుతున్నాయి. ఆ ప్రాంతంలో ఏమైనా బాంబులు అమర్చరా అని తనిఖీలు చేపట్టారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి.. అనంతరం భారత్, పాక్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారత ఆర్మీ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని చర్యలు చేపట్టింది. అనుమానస్పదంగా కనిపించిన వారిని సైతం వివరాలు ఆరా తీసి, తనిఖీలు కొనసాగిస్తున్నారు.పహల్గాం ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల పోస్టర్లను భద్రతా సంస్థలు ఏర్పాటు చేశాయి. షోపియాన్‌లోని వివిధ ప్రాంతాలలో కనిపించిన ఈ పోస్టర్లు 2019లో పుల్వామా తరువాత కాశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 20 లక్షల బహుమతిని ఇస్తామని ప్రకటించారు. ఉగ్రవాదుల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఏ భయం లేకుండా తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు హామీ ఇచ్చారు.

## పహల్గాం సుత్రాధారి హతం...

శ్రీనగర్, మే 13 : భారత భద్రతా దళాలు ఆపరేషన్ కెల్లర్ ను ప్రారంభించాయి. పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ప్రాక్సీ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ చీఫ్ షాహిద్ కుట్టాయ్, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు సమాచారం. 'ఆపరేషన్ కెల్లర్' లో మరో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమయ్యారు.షాహిద్ కుట్టే 2024లో బీజేపీ సర్పంచ్ హత్య, డానిష్ రిసార్ట్‌పై దాడి , యు కుల్గామ్‌లో టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది హత్య వంటి ఘటనల్లో పాల్గొన్నాడు. చనిపోయిన మరో ఉగ్రవాదిని అద్నాన్ షఫీగా గుర్తించారు. అతను TRF , LeT యొక్క టాప్ కమాండర్, షోపియాన్‌లోని వందమా నివాసి. హారిస్ నజీర్ మరోటెర్రరిస్టు హతమయ్యాడు. పుల్వామాకు చెందిన ఈ ఉగ్రవాది కూడా TRF/LeT తో సంబంధం కలిగి ఉన్నాడు. రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు షోకల్ కెల్లర్‌లో ఉగ్రవాదుల ఉనికిపై ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఉదయం షోపియాన్‌లో ఉగ్రవాదుల కదలికలు గుర్తించిన భారత బలగాలు అప్రమత్తమయ్యాయి. షోపియాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఒకరు అని తేలింది. షోపియాన్‌లోని కెల్లర్ అడవి ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సమయంలో టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. దాంతో అప్రమత్తమైన బలగాలు ఎదురుకాల్పులు జరపగా కొందరు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో ఇంకా దళాలు ఉగ్రవాదుల వేట చేపట్టాయి. ఆ ప్రాంతంలో ఏమైనా బాంబులు అమర్చరా అని తనిఖీలు చేపట్టారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి.. అనంతరం భారత్, పాక్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారత ఆర్మీ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని చర్యలు చేపట్టింది. అనుమానస్పదంగా కనిపించిన వారిని సైతం వివరాలు ఆరా తీసి, తనిఖీలు కొనసాగిస్తున్నారు.పహల్గాం ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల పోస్టర్లను భద్రతా సంస్థలు ఏర్పాటు చేశాయి. షోపియాన్‌లోని వివిధ ప్రాంతాలలో కనిపించిన ఈ పోస్టర్లు 2019లో పుల్వామా తరువాత కాశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 20 లక్షల బహుమతిని ఇస్తామని ప్రకటించారు. ఉగ్రవాదుల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఏ భయం లేకుండా తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు హామీ ఇచ్చారు. ఉగ్రవాదులందర్నీ తుడిచి పెట్టేలా ఆపరేషన్ కెల్లర్ నిర్వహిస్తున్నారు.

## డిసెంబరు 9న స్కిల్స్ వర్సిటీ క్యాంపస్ ప్రారంభం

**మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్‌సిటీ తాత్కాలిక కార్యాలయం**

**ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి**

హైదరాబాద్, కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్‌ను డిసెంబరు 9న ప్రారంభిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. తమ ప్రభుత్వం ఒకవైపు పారిశ్రామిక అభివృద్ధిని, మరోవైపు యువతకు ఉపాధి కల్పన కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని వర్సిటీ శాశ్వత క్యాంపస్‌లో కొనసాగుతున్న భవనాల నిర్మాణ పురోగతిని ఆయన మంగళవారం పరిశీలించారు. గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్షించి, పనులను సకాలంలో పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "అకడమిక్ బ్లాక్, ప్రయోగశాలలు, వసతి గృహాలు, కార్యాలయాల భవనాల నిర్మాణాలను పూర్తిచేసి ఈ ఏడాది డిసెంబరు 9న క్యాంపస్‌ను లాంఛనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రస్తుతం గచ్చిబౌలిలో తాత్కాలికంగా కొనసాగుతున్న స్కిల్స్ వర్సిటీలో ఫార్మా, రిటైల్, లాజిస్టిక్స్, ఏవియేషన్ అండ్ ఎయిర్‌పోర్టు మేనేజ్‌మెంట్ వంటి కోర్సులను అందిస్తున్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ఒకేసారి 100 అడుగులు వేయలేమని తెలిసినా.. కొందరు ప్రతిపక్ష నేతలు మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. భావితరాల అవసరాల కోసం సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తాం.



## భారత్ వెనక్కి తగ్గదు...

(మొదటి పేజీ తరువాయి)

శత్రువు 'భారత్ మాతా కీ జై' శబ్దాన్ని వింటాడు. మేము రాత్రిపూట కూడా సూర్యుడిని వెలిగించినప్పుడు, శత్రువు 'భారత్ మాతా కీ జై'ని చూస్తాడు" అని ఆయన కవితాత్మకంగా చెప్పారు. మోదీ ఆపరేషన్ సిందూర్‌ను దేశంలోని ప్రతి తల్లి, సోదరి మరియు కుమార్తెకు అంకితం చేశారు. "మా సోదరీమణుల సిందూరాన్ని తొలగించడానికి శత్రువు చెల్లించే ధరను ఇప్పుడు ప్రతి ఉగ్రవాది తెలుసుకున్నాడు" అని ఆయన అన్నారు. "భారతదేశం బుద్ధుడి భూమి మాత్రమే కాదు, గురు గోబింద్ సింగ్ జీ యొక్క భూమి కూడా అని మోదీ పేర్కొన్నారు, శాంతి , ధైర్యం రెండింటినీ సమన్వయాన్ని భార్త చేస్తుందన్నారు. మోదీ అదంపూర్ పర్యటన పాకిస్తాన్ దాడుల తర్వాత ఎయిర్ బేస్‌లో సైనికుల ధైర్యాన్ని పెంచడానికి , పాకిస్తాన్ తప్పుడు ప్రచారాన్ని (S-400 రక్షణ వ్యవస్థ ధ్వంసం న) ఖండించడానికి ఉద్దేసించారని అనుకోవచ్చు. ఎయిర్ బేస్‌లో MiG-29 వ్యవస్థ దృశ్యాలు పాక్ ఫేక్ చేసిందని తెలిపింది. ఈ సందర్భంగా "భారత్ మాతా కీ జై" , "వందే మాతరం" నినాదాలు అదంపూర్ ఎయిర్ బేస్‌లో మారుమోగాయి,



## అందాల భామలకు పసందైన విందు



**చౌమొహల్లా ప్యాలెస్‌లో మిస్‌వరల్డ్ పోటీదారులకు ప్రభుత్వ ఆతిథ్యం**

**హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు,**



హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌లోని చారిత్రక చౌమొహల్లా ప్యాలెస్‌లో మిస్‌వరల్డ్ పోటీదారులు సందడి చేశారు. నిజాం వంశస్థుల రాజసింహాసనాన్ని, సైనిక సామగ్రిని ఆసక్తిగా తిలకించారు. ఈ చారిత్రక కట్టడం, ఇతర నిర్మాణాలపై తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన వీడియోను వీక్షించారు. హైదరాబాద్ వంటకాలను రుచిచూశారు. విద్యుత్ దీపాలతో ధగధగ మెరిసిపోతున్న ప్యాలెస్‌ను చూస్తూ మైమరిచిపోయారు. 72వ మిస్‌వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం పోటీదారులకు మంగళవారం రాత్రి చౌమొహల్లా ప్యాలెస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేసింది. కంటెస్టెంట్లతోపాటు ఒక్కో రంగం నుంచి 10–15 మంది చొప్పున సుమారు మూడొందల మందిని ఆహ్వానించింది. ప్రస్తుత మిస్‌వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా, మిస్‌వరల్డ్ సీఈఓ జూలియా మోర్లేతోపాటు పోటీల్లో పాల్గొంటున్న ముద్దుగుమ్మలు హాజరయ్యారు. సాయంత్రం వేళ



హిందుస్థానీ షహనాయి సంగీత వాయిద్యాలతో వీరికి స్వాగతం లభించింది. పాతబస్తీ సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే నృత్యరీతులతో మహిళలు ఆహ్వానం పలికారు.

## పది వేల చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి



హైదరాబాద్: రాష్ట్రంలోని నాలుగు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ల పరిధిలో పది వేల చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం గృహనిర్మాణ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. "గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పలు సందర్భాల్లో సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా గిరిజనులకు ఇళ్ల మంజూరుపై పలు సూచనలు చేశారు. వారి సూచనలు, సలహాల మేరకు.. ఆదిమ గిరిజన తెగలలోని అతి బలహీనవర్గాలైన చెంచులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నాం. ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని ఆసిఫాబాద్‌లో 3,551, బోధ్‌లో 695, ఖానాపూర్‌లో 1,802, సిర్పూర్‌లో 311, ఆదిలాబాద్‌లో 1,430, బెల్లంపల్లిలో 326 ఇళ్లను ఇస్తున్నాం. భద్రాచలం ఐటీడీఏ పరిధి అశ్వారావుపేటలో 105 మందికి ఇళ్లను అందిస్తున్నాం. అచ్చంపేటలో 518, మహబూబ్‌నగర్‌లో 153, పరిగిలో 138, తాండూర్‌లో 184 ఇళ్లను మంజూరు చేస్తున్నాం. అడవులను నమ్ముకొని జీవించే చెంచులు ఆ ప్రాంతాలను వదలి వెళ్లలేరు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం కూడా వీరికి ఇళ్లు ఇవ్వాలని ఆలోచించలేదు. మా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసింది" అని మంత్రి పేర్కొన్నారు.

# పట్టాలున్న పోడు భూములకు సాగునీరు

**రూ.12,500 కోట్లతో... 'ఇందిర సౌర గిరి వికాసం'**

**18న సీఎం చేతులమీదుగా ప్రారంభం: భట్టి**

మహబూబాబాద్: 'రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో ప్రతి పైసా ప్రజల కోసం ఖర్చు చేస్తున్నాం. సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేని పార్టీలు తప్పుడు ప్రచారాలతో ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలు చేస్తున్నాయి' అని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. లక్ష్మీనరసింహపురంలో 33/11 కేవీ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. పట్టాలున్న పోడు భూములకు సాగునీటి సదుపాయం కల్పించేందుకు 'ఇందిర సౌర గిరి వికాసం' పథకాన్ని ఈ నెల 18న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రూ.12,500 కోట్లతో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరందించేలా ఉచితంగా బోర్ల తవ్వకం, వాటికి



సోలార్ విద్యుత్తు సదుపాయం, సూక్ష్మ సేద్య పరికరాలను అందిస్తామన్నారు. 5 లక్షల మంది నిరుద్యోగులకు రూ.9 వేల కోట్లు అందించే 'రాజీవ్ యువ వికాసం' పథకం మంజూరు పత్రాలను జూన్ 2న అర్హులకు అందిస్తామని, వారు ఎంచుకున్న రంగంలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, మహబూబాబాద్, వైరా ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.

**యువవికాసం రుణాలకు సిబిల్‌స్కోర్ వర్తించదు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్‌లో రూ.1.15 కోట్లతో చేపట్టిన 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి మంగళవారం భట్టివిక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం కోయగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు రుణాల మంజూరులో సిబిల్ స్కోర్ సమస్యపై భట్టిని 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా.. అవగాహన లేని సోషల్ మీడియా గ్రూప్‌లు, వ్యవస్థలు, సంస్థలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. సిబిల్ స్కోర్ సమస్య 190 రకాలుగా ఉంటుందని, రాజీవ్ యువ వికాసానికి వర్తించదని స్పష్టం చేశారు. ఒకటి, రెండు సంవత్సరాల క్రితం రుణాలు తీసుకున్న వారికి కాకుండా కొత్తవాళ్లకి రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

### – కర్నాటక ముఖ్యమంత్రికి ఐఎఫ్ డబ్ల్యూజే విజ్ఞప్తి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– కర్నాటక రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని దక్షిణ భారత జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కోరారు. సోమవారం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) ఆధ్వర్యంలో వివిధ దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులు బెంగుళూర్ లో ముఖ్యమంత్రిని కలిసి బెంగుళూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జర్నలిస్టు సంఘాల సమావేశం ఆమోదించిన పలు తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా కర్నాటక జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేయాలని, కేరళ తరహాలో జర్నలిస్టుల పెన్షన్ పథకం ??ప్రవేశపెట్టి 58 ఏళ్లు పైబడిన పురుష జర్నలిస్టులకు, 55 ఏళ్లు పైబడిన మహిళా జర్నలిస్టులకు కనీసం 20 వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని,ఉచిత డిజిటల్ బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలలో మాదిరిగా ప్రభుత్వం భద్రతా చర్యగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకురావాలని వారు సీఎం ను కోరారు.తెలంగాణ మాదిరిగానే జర్నలిస్ట్ సంక్షేమం, ప్రెస్ క్లబ్‌ల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలని, ప్రతి సంవత్సరం కనీసం రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయించాలని అన్నారు.

సమాచార శాఖ ప్రధాన కార్యాలయం, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల డేటాను వెబ్‌సైట్‌లో పొందుపర్చి అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా మీడియాలను ప్రోత్సహించడానికి ప్రభత్వం ప్రకటనలను విడుదల చేయాలని కోరారు.డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకోవడానికి జర్నలిస్టులకు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లు,ఉపకరణాలలు ఉచితంగా ఇవ్వాలని, జర్నలిస్టులలో నైపుణ్యాలు, విలువలు, విశ్వసనీయతను పెంచడానికి మీడియా అకాడమీ ద్వారా శిక్షణ సౌకర్యాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో కర్ణాటక జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షురాలు కె. శాంతకుమారి, ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ రాథోడ్ (రాజస్థాన్ ), కార్యదర్శి పులిపల్పుల ఆనందం (తెలంగాణ),జి భూపతి( ఆల్ ఇండియా న్యూస్ పేపర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ న్యూ ఢిల్లీ), జాతీయ కార్యదర్శి, కెపి విజయ్ కుమార్, జి గోపాలకృష్ణన్ నాయర్(కేరళ), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, దక్షిణ భారత జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యుడు బండి విజయ్ కుమార్, కర్నాటక యూనిట్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అధ్యక్షుడు బిడి దేశ్ పాండే తదితరులున్నారు.



## మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరలోనే చేపడుతాం

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వినతి

కుత్బుల్లాపూర్ మే 13(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 130 –సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి కాలనీలో మిగిలిపోయి ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని కోరారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... సుభాష్ నగర్ డివిజన్ లోని అన్నీ కాలనీలలో అభివృద్ధి పనులను దాదాపు పూర్తిచేశామని, ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే ప్రణాళికలు రూపొందింపచేసి త్వరలోనే చేపడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమ్మరి చందు, భీమ్ రాజ్, మస్తాన్, గిరి, మున్నా, మహేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 3వందల ఎకరాల అమ్మకుండా బ్లాక్ చేసిన సబ్ రిజిస్ట్రార్

### కలెక్టర్‌కు పిర్యాదు చేసిన డా. కొండ దేవయ్య పటేల్

వేములవాడ : మే 13(వాయిస్ టుడే) తెలంగాణ లోని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో రైల్వే స్టేషన్ మరియు రైల్వే లైన్ కోసం 2013 నుండి సుమారు మూడు వందల ఎకరాల భూమి అమ్మకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్లాక్ చేశారు. ఈ నేపథ్యంలో గత 12 సంవంత్సరల నుండి భూమి కోల్పోతున్న రైతులందరూ ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా డా. కొండ దేవయ్య పటేల్ కూరగాయల మల్లేశం, జడల శ్రీనువాసు, కొండ కనకయ్య అధ్వర్యములో రైల్వే లైన్ స్టేషన్ కోసం భూమి కోల్పోతున్న రైతులు అందరు కలెక్టర్ ను కలిసి మా భూమి ఒక ఎకరం ధర మార్కెట్ రూ.3 కోట్ల వరకు ఉంటుందని కావున మాకు సరైన ధర ఇప్పించ గలరని కొండ దేవయ్య కోరారు. ఈ మేరకు రేపు ఉదయం 8 గంటలకు వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనువాసును రైల్వే బాధితులు అందరు కలుస్తున్నామని చెప్పారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– వానకాలం 2025–26 కు వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భముగా నకిలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం లో నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నకిలి విత్తనాలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో ప్రత్యేక స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. ఈ స్పెషల్ స్క్వాడ్స్ బృందాలు నకిలి విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. వ్యవసాయ అధికారి గోపాల్ మట్లాడుతూ... విత్తనాల లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని, పంట కాలం ముగిసేవరికి రసీదును జాగ్రత్త పరచాలన్నారు. విత్తన నాణ్యత లోపం వలన జరిగే పంట నష్టమును నిర్ధారించి, పంట నష్ట పరిహారం ఇప్పించడానికి విత్తన కొనుగోలు రసీదు తప్పనిసరి అని గుర్తుంచుకోవాలన్నారు. కొనుగోలు చేయధలిచిన ప్రతి పత్తి విత్తన ప్యాకెట్ పై ప్యాకింగ్ తేదీని సరిచూసుకోవాలని తెలియజేసారు.అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ మట్లాడుతూ. ఎం ఆర్ పి రేటు కన్న ఎక్కువ ఇచ్చి విత్తనాలు కొనగోలు చేయరాదన్నారు. ఎవరైన ఎం ఆర్ పి రేటు కన్నా ఎక్కువ అమ్మజూపిన వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి తెలియచేయాలన్నారు.సమీపంలో లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుంచి కాకుండా ఇతరుల ధగర నుండి విత్తనాలు కొనరాదని, ప్రధానంగా విడి విత్తనాలు అమ్మే వారి దగ్గర, రాత్రి సమయంలో అమ్మే వారి దగ్గర, ఎం ఆర్ పి రేటు కంటే తక్కువగా అమ్మే వారి దగ్గర, అనుమానాస్పదంగా వ్యవహరించే వారి దగ్గర, అసలు కొనరాదన్నారు. ఎవరైన నకిలి విత్తనాలు అమ్మటానికి ప్రయత్నం చేస్తే వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి కాని పోలీస్ అధికారులకు గానీ గోప్యంగా తెలియచేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి, ప్రత్యేక స్క్వాడ్స్ వచ్చి నకిలి విత్తనాలను స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ఛట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలియజేసారు.ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భ నీటి మట్టం పెరగాలంటే వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లో నింపాలి

**ప్రతిఇంటికి ఇంకుడు గుంత ఉండేలా**

**ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టాలి**

**కోలా రవీందర్ ముదిరాజ**

కుత్బుల్లాపూర్ మే 13(వాయిస్ టుడే): 20 సంవత్సరాల క్రితం తన ఇంటిలోని ఇంకుడు గుంతను పునః నిర్మాణం లో భాగంగా ఇసుక, కంకరతోనింపుతున్న రవీందర్ ముదిరాజ్ భవిష్యత్తులో వర్షపు నీరే జీవనాధారం కావున ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు ఇవ్వండి లేఔట్ లు చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తేనే వారికి హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని సామాజిక,పర్యావరణ రక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో 3000 అడుగులు వేసిన మూడు చుక్కల నీరు రాని పరిస్థితి కలుగుతుందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్న చెరువుల పూడికలు తీసి లోతు పెంచాలని, ఇంకుడు గుంత ఉంటేనే మెట్రో వాటర్ వర్క్స్ శాఖ నీరు పంపే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి,తదుపరి ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంత తీసే విధంగా అవగాహన కల్పించాలని రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఇంట్లో ఇంకుడు గుంతలు పునరుద్ధరిస్తున్న పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవీంద్ర ముదిరాజ్ తన ఇంట్లో 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నూతనంగా కంకర ఇసుకతో పునః నిర్మాణం చేసి ఆదర్శనంగా నిలిచారు.. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరం అంతా సీసీ రోడ్లు మయం వర్షం పడితే భూమిలోకి నీరు పోయే పరిస్థితి లేదు కావున ఉన్న చెరువులు కొన్ని మాయమైన వున్నా చెరువులలో ప్లాస్టిక్ చేరి వర్షపు నీరు ఇంకాకుండా గిన్నెలా ఉన్నా చెరువులలో ఉన్న పూడికను తొలగించి లోతు చేసినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని,మరియు ఇళ్ల రిజిస్ట్రేషన్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ కానీ ఇంకుడు గుంతలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను సవరించాలని నూతనంగా ప్లాటింగ్ చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉంటేనే లేవటకు హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని ఆయన అన్నారు.

**సామజిక బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మాణచేయాలి: రవీందర్ ముదిరాజ్**

ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగానే కాకుండా సామాజిక పరంగా కూడా భారీ ఎత్తున చేపట్ట గలిగితే సరైన ప్రతి ఫలము పొందగలరని,.వర్షపునీటిని వృధాగా పోనీయకుండా ఎక్కడికక్కడ ఆ జలాలను ఇంకుడు గుంతల లోనికి చేర్చగలిగితే భూగర్భ జల మట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడతాయని రవీందర్ ముదిరాజ్ అన్నారు.. ఆరుబయట, ఇళ్ల ప్రహరీ లోపల, బోర్ల చుట్టు పక్కల ఇంకుడు గుంటల నిర్మాణం చేపడితే భూగర్భ జలం పెరుగుతుంది. ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యం. వీటి నిర్మాణానికి చాలా తక్కువ ఖర్చు అవుతుంది. వీటిని నిర్మించి వృథా నీటిని వాటిలోకి పంపించడం ద్వారా ఆ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెంపొందించుకోవచ్చు. ఇంకుడు గుంటలు నిర్మించినందున ఆ చుట్టు ప్రక్కల పడిన వృధాగా పోయే వర్షపు నీరు ఆ గుంటలో చేరి భూగర్భ జల మట్టము పెరిగి ఇదివరకు ఎండిపోయిన గొట్టపు బావులు తిరిగి జలసిరితో నిండిన సందర్భాలు అనేకం ఉన్నాయని రవీందర్ ముదిరాజ్ కోరారు.



## బండారి రాజిరెడ్డి సేవలు మరువలేనివి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని,ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సౌత్ కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి మహిపాల్ రెడ్డి కుమార స్వామి,రహీం మురళి పంతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ సీఐ నర్సింహ రాజుకు ఉత్తమ రాష్ట్ర స్థాయి గుర్తింపు

కూకట్‌పల్లి, మే 13(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ 10 ఎస్ హెచ్ఎల జాబితాలో బాలానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నర్సింహ రాజు ఎంపికయ్యారు. ప్రజల ఫీడ్బ్యాక్ ఆధారంగా డీజీపీ కార్యాలయం సీవోఈ అధికారుల ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరిగింది. రాష్ట్రంలోని మూడు కమిషనరేట్ల నుంచి ఒక్క బాలానగర్ ఎస్ఎచ్ఓగా నర్సింహ రాజు ఎంపిక కావడం గర్వకారణంగా మారింది. ఈ మేరకు డీజీపీ ప్రశంసాపూర్వక గుర్తింపుగా ఎస్ హెచ్ఎ నర్సింహ రాజుకు రివార్డ్, ప్రశంసా పత్రం ఇవ్వనున్నారు. ఈ అవార్డు మే 17న అధికారికంగా అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ నర్సింహ రాజు మాట్లాడుతూ"ఇది నా ఒక్కడి కృషి కాదు, ఇది మా పోలీస్ టీం, ప్రజల మద్దతు కమిషనరేట్ ఉన్నతాధికారులతో సాధ్యమైన గుర్తింపు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అభిమన్యు, వందన్, సురేందర్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి నేతలకు ఆహ్వానం

కూకట్‌పల్లి, మే 13(వాయిస్ టుడే): ఈ నెల మే 16న కూకట్ పల్లి గ్రామంలో వేంచేసివున్న సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి గొట్టిముక్కల వెంకటేశ్వర రావుతో కలిసి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీష్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కూకట్ పల్లి సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులు. మాధవరం శ్రీనివాస రావు, మేకల సుదర్శన్, చెదురువల్లి శ్రీనివాస్ గౌడ్, ముసలి బాలరాజ్, చెరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్, అంకెనపల్లి రాము, రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషుపాక నాగమణి, తదితరులు పాల్గొన్నారు.




## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చొరవతో పనులు ప్రారంభం

కుత్బుల్లాపూర్ మే 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది గురవడంతో బస్తి వాసులు గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకు రాగ సదురు కమీషనర్ తో మాట్లాడి స్పెషల్ ఫండ్స్ ద్వారా మంజూరు చేయించి ఈరోజు డ్రైనేజీ పనులను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ హన్మంతన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్ ఎం సి జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ టి సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్–మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏరోళ్ల విష్ణు, శ్రీశైలం, వీరేష్, గంగాధర్, ఎండి ఫరీద్, ఎండి అలీ, ఎండి ముజుబ్, కాబ్రల్, లక్ష్మి నారాయణ, రామ, నవ్య, చిన్న సాయిలు పాల్గొన్నారు



## శ్రీ శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల యాదగిరిగుట్ట మండలం గౌరయపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యని సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అమ్మవారిని వేడుకున్నారు.



## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి: సిపిఎం

హనుమకొండ, వాయిస్ టుడే: గ్రేటర్ వరంగల్ 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతిబాస్ నగర్ ఫేస్ 1 మరియు ఫేస్ 2 అలాగే 2వ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలలో గత 20 సంవత్సరాలకు పైగా నివాసముంటున్న పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇల్లు మంజూరు చేసి స్వంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ప్రభుత్వం పేదోళ్లకు సొంతింటి కల నెరవేర్చే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ఈ కాలనీవాసులకు అందరి ద్రాక్ష లాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ఇల్లు లేని పేదలు ఇండ్ల కిరాయి కట్టలేక గత 20 సంవత్సరాల క్రితం జ్యోతి బసు నగర్ ఫేస్ 1 మరియు ఫేస్ టు, భగత్ సింగ్ నగర్ లో గుడిసెలు వేసుకొని నివాసముంటు కరెంటు మీటర్లు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఇంటి ఓల్డర్ నెంబరు, నల్ల కనెక్షన్ ఉండి ట్యాక్సీలు చెల్లిస్తున్నారాని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 58 జీవో ప్రకారం ఇంటి పట్టా కోసం అప్లికేషన్ పెట్టిన నేటికీ పట్టా రాలేదని దీంతో వీరికి ఇందిరమ్మ పథకం కింద సొంత ఇంటి స్థలం ఉన్న పట్టాలు లేకపోవడంతో వీరికి ఇళ్లు మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వారికి పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హనుమకొండ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ మాట్లాడుతూ పేదలకు తక్షణమే ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. అలాగే కుమార్ పల్లి శివార్లలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని ప్రభుత్వం రక్షించాలని కోరారు. లేనియెడల ఆ భూములను ఇంటి స్థలం లేని పేదలకు పంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ నాయకులు ఇంజపల్లి రాజు, మంద మల్లేశం, బొట్ల కుమారస్వామి, ఒంటెల పాపయ్య, ఆర్.రాజు, అమృత, కళావతి, యమునా, స్వప్న పాల్గొన్నారు.

## నిట్‌లో సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 2025 ప్రారంభం

కాజీపేట, వాయిస్ టుడే: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ లో సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం 2025 మంగళవారం నుండి ప్రారంభమైంది. ఇందుకోసం రెండు నెలల క్రితం దేశవ్యాప్తంగా ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా ఎంపిక ప్రక్రియ తర్వాత 219 మంది విద్యార్థులు ఈ ప్రిస్టీజియస్ ఇంటర్న్‌షిప్ కోసం ఎంపికయ్యారు.

ఈ ఇంటర్న్లు జూలై 9, 2025 వరకు నిట్ వరంగల్ లోని వివిధ విభాగాల్లోని ఆధునిక ప్రయోగశాలల్లో పరిశోధనలో భాగంగా పాల్గొంటారు. వారు సైన్స్, టెక్నాలజీ రంగాల్లో పురోగమిస్తున్న ప్రాజెక్టులపై ప్రముఖ అధ్యాపకుల మార్గనిర్దేశంలో పనిచేస్తారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమాన్ని నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఇంటర్న్‌షిప్ మీ పరిశోధనా ప్రయాణానికి ఒక గొప్ప ప్రారంభం అని అన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. అంతకుముందు డీన్ (అకాడమిక్స్) ప్రొఫెసర్ ఏ.శరత్ బాబు విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిట్ వరంగల్ లోని పరిశోధనా వాతావరణం గురించి వివరించారు.



## బస్తీ దవాఖాన డాక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు

కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేట మండలం మడికొండ లోని బస్తీ దవాఖాన కు నూతనంగా నియమితులైన డాక్టర్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మంగళవారం హనుమకొండ లోని తన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన డాక్టర్లు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మడికొండ బస్తీ దవఖానకు నియమితులైన డాక్టర్లను శాలువాలతో సత్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డిఇర్ఫాన్, సంపత్, ప్రోగ్రామర్, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

### వేయి మంది పోలీసు సిబ్బందితో భద్రత ఏర్పాట్లు..

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హేరిటేజ్ పర్యటనలో భాగంగా ఈరోజు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వేయి మందికి పైగా పోలీసులను వినియోగించడం జరుగుతోందని తెలిపారు. ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11 ఏసిపిలు, 32 మంది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, 81ఏఎస్ఐ మరియు హెడ్‌కానిస్టేబుళ్ళు, 155 కానిస్టేబుళ్ళు, 325 మహిళా పోలీస్ సిబ్బంది, 106 హెూంగార్డ్స్, 210 మంది డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే రెండవ విడత నిధులు విడుదల చేయండి

### కరీంనగర్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ మే 13 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత బంధు పథకంలో ఇంకా మంజూరు కాకుండా మిగిలిపోయిన సుమారు 5,000 మంది లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. అయితే మిగిలిన సుమారు 5,000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో పైసలు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీసింది. ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను అన్నారు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధి

### 6 మండలాల మహిళా రైతులతో త్వరలో డెయిరీ ఏర్పాటు

### మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలన్నదే లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి సొసైటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు.

అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు. త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళు తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. 6 మండలాలలో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో ఉన్న యువతను అదుపులోకి తీసుకున్న పోలీసులు



హుజురాబాద్ మే13( వాయిస్ టుడే): గంజాయి మత్తుకు బానిసలైన ఐదుగురు యువకులను హుజురాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో గంజాయి వినియోగం, అమ్మకం జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో గొడిశాల సురేష్ (35)తుమ్మనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి భద్రాచలం ప్రాంతం నుంచి గంజాయిని తెచ్చి ఇతరులకు విక్రయిస్తున్నాడని గుర్తించారు. పోలీసుల విచారణలో గంజాయి సేవిస్తున్నవారిగా తుమ్మనపల్లి గ్రామానికి చెందిన గోపగాని నితిన్ (24), బోర్నపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి అనిల్ (25), సింగపురం గ్రామానికి చెందిన అలకపల్లి రాకేష్ (20), అమ్మనగుర్తి గ్రామానికి చెందిన లంక దాసరి రాజ్ కుమార్ (27) పేర్లు వెలుగులోకి వచ్చాయి.ఈ యువకులు మధ్య తరగతి కుటుంబాలకి చెందిన వారు కావడంతో, వారిలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో వారి తల్లిదండ్రుల సమక్షంలో మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం చట్టరీత్యా తీవ్ర నేరమని, ఇకపై ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే %చీణూూ% చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్ ఎస్ఐతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు జన్మదిన వేడుకలు



జమ్మికుంట మే 13 (వాయిస్ టుడే): బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదిన ఉత్సవాలను జమ్మికుంట పట్టణ బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో (బొమ్మల గుడి) బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పేదలకు భోజన వితరణ చేయడం జరిగింది. అనంతరం పట్టణ బిజెపి కార్యకర్తలు కొత్తపల్లి లోని స్పందన అనాధా ఆశ్రమం లో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జీడి మల్లేష్ మాట్లాడుతూ సంపత్ రావు గారు చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ గా, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకున్నాడ ని తెలిపారు.చదువుకునే రోజుల్లో ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసి, అనంతరం బిజెపి పార్టీలో చేరి బిజెవైమ్ జమ్మికుంట మండల అధ్యక్షులుగా, బిజెపి మండల అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పనిచేసాడని, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మరియు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడని , పార్టీ చెప్పిన పనిని బాధ్యతగా, క్రమశిక్షణతో నిర్వహించే వ్యక్తి సంపత్ రావు అని జీడి మల్లేష్ కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా వుండే నాయకుడు సంపత్ రావు అని,అతను ఎంతో మంది కార్యకర్తలకు స్ఫూర్తి అని కితాబిచ్చాడు. రాబోయే రోజుల్లో సంపత్ రావు ఆయురారోగ్యాలతో ఉండి, కార్యకర్తలకు మరింత సేవ చేసే విధంగా భగవంతుడు అండగా ఉండాలని మల్లేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, కొమ్ము అశోక్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటుకల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివ కుమార్, పత్తి జనార్దన్ రెడ్డి, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుప రాణి, కొండ్లె నాగేష్, ముకుంద సుధాకర్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, యం సాని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దుర్వేషావలీ (దర్గావుల గుట్టను) సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ శివారులోని దుర్వేషా వలీ దర్గావుల గుట్ట ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. దుర్వేషా వలీ ఉరుసు ఉత్సవాలను సింగారం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ అజీజ్ భాయి ప్రతి ఏటా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఈ నెల 14, 15 తేదీలలో బుధవారం గురువారం నిర్వహించే ఉరుసు ఉత్సవాలలో భాగంగా ముంబై నగరానికి చెందిన కళాకారులతో కవాలి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.

రెండు రోజులపాటు జరిగే ఈ ఉరుసు ఉత్సవాలకు ముంబాయి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ కరీంనగర్ గంభీరావుపేట, కామారెడ్డి సిరిసిల్ల నిజామాబాద్ వివిధ నగరాలకు చెందిన ముస్లిం మత పెద్దలు ముస్లిం మతస్తులు ఈ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన హిందువులు సైతం సుమారు 30 వేల మందికి పైగా ఉరుసు ఉత్సవాలను తిలకరించడానికి వస్తారు. వారందరికీ రెండు రోజులపాటు భోజన వసతులతో పాటు కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు అజీజ్ బాయి తెలిపారు. ఏర్పాట్లను అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు అజీజ్ భాయి గౌస్ భాయి లతో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండా డి రామ్ రెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి గంట బుచ్చాగౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, సిద్రం నాగరాజు యాదవ్, సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు వాసరవేణి దేవయ్య లు మాట్లాడి అక్కడ పరిశీలించారు.



## ఇంటర్మీడియట్ ఆణిముత్యాలను సన్మానం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

వాయిస్ టుడే తొర్రూర్ మే 13 : ఖమ్మం మే 13 మంగళవారం ఈ రోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్,న్యూవిజన్ కాలేజీ లో విద్యార్థిని, విద్యార్థులను,అత్యున్నత ఫలితాలు సాధించిన బచ్చల కుర బికే వీరయ్య, జ్యోతి, దంపతులకు జన్మించిన అనూష మాలీక, శ్రీనివాసు, జ్యోతి దంపతులకు జన్మించిన పుత్రుడు మసి శ్రేయస్సు అయ్యారు ఇటువలే ఇంటర్మీడియట్ ఫలితాల లో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగింది, ఈ సందర్భంగా మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి,చదివితే కచ్చితంగా ఉన్నంత ఫలితాలు సాధించవచ్చు అని విద్యార్థులకు పిలుపునిచ్చారు, అంతేకాకుండా తల్లిదండ్రులు మరియు వారికి సహకరించిన న్యూ విజన్ స్కూల్ కాలేజీ ప్రిన్సిపల్, కరస్పాండెంట్, ఫ్యాకల్టీకి, ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది,నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు టీం సభ్యులు కలిసి సన్మానం చేసి అభినందించి స్వీట్ తినిపించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, కందికొండ గిరిజరాని, గైడెన్స్ అడ్వైజర్ బికే వీరయ్య, నాగపురి అశ్విని, లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాలొగొన్నారు.

## ఏరియాలో విస్తృతంగా పర్యటించిన సింగరేణి సంస్థ సీ & ఎండి-ఎన్.బలరామ్ సంస్థ డైరెక్టర్లు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే13: ఇల్లందు ఏరియాలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఈరోజు విస్తృతంగా పర్యటించారు. వారితో పాటు సంస్థ డైరెక్టర్ (ఈ & ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పిపి పా) కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్ వి సూర్యనారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా వారు కోయగూడెం ఓ.సి. వ్యూ పాయింట్ వద్ద బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ తదితర అంశాల పై అధికారులతో సమీక్షించారు.

తరువాత, జీఎం కార్యాలయములో అన్ని విభాగ అధిపతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి, నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గని వద్ద పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతి పై ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా చెర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, బొగ్గు ఉత్పత్తితో నాణ్యతకు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా యస్ ఓ టూ జి.యం రామస్వామి, ప్రాజెక్ట్ ఆఫీసర్, కృష్ణ మోహన్ రావు, డి.జి.యం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం సివిల్ రవి కుమార్, సూపరింటెండింగ్ సర్వే అధికారి రమా మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అవినీతి వలలో డిఎస్పీ, సీఐ
### ఓ కేసులో అరెస్టు చేయకుండా ఉండేదుకు బాధితుని నుండి 25 లక్షల డిమాండ్




సూర్యాపేట, మే 13(వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోమవారం వల పన్ని పోలీస్ అధికారులను పట్టుబడి చేశారు. ఈ మేరకు ఏసీబీ డిఎస్పీ జగదీష్ చందర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. సూర్యాపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో డిఎస్పీ పార్థసారథి, సీఐ వీరరాఘవులు లు పిర్యాదుదారున్ని అరెస్ట్ చేయకుండా, స్కానింగ్ సెంటర్ సజావుగా నడవడానికి రూ. 25 లక్షలు డిమాండ్ చేసి 16 లక్షలు తీసుకునేందుకు ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. ఈ విషయమై పిర్యాదుదారు ఏసీబీ ని ఆశ్రయించగా ఏసీబీ ఏఎస్పి కమలాకర్ తో విచారణ చేసి ఇద్దరినీ కస్టడి కి తీసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064, ఫోన్ నెంబర్ 9440446106 సంప్రదించాలన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయం లెక్కింపు..



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే13: జగిత్యాల జిల్లా మెటుపల్లి శ్రీ ఎల్లమ్మ దేవాలయం లో దేవాదాయ శాఖ వారి ఆధీనంలో తేదీ. 12-05-2025 ఈరోజు వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము 63350=00( అక్షరాల అరవై మూడు వేల మూడు వందల యాభై రూపాయలు ) వచ్చినది మరియు ఈరోజు అమ్మవారి హుండీలు విప్పి లెక్కించగా వచ్చిన ఆదాయము 13879=00 రూపాయలు(పదమూడు వేయిల ఎనిమిది వందల డెబ్బాయి తొమ్మిది రూపాయలు ) మిశ్రమ వెండి 8 గ్రాములు వచ్చినది మొత్తము ఆదాయము 77229=00 (డెబ్బాయి ఏడు వేయిల రెండు వందల ఇరువై తొమ్మిది రూపాయలు) వచ్చినది.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజనల్ పరిశీలకులు ఎం. రాజ మొగిలి గారి పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్ పి.రవి మేత గంగమ్మ నరసవ్వ పాల్గొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వాహణ చేయనైనది అని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు.

## అనారోగ్యంతో వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి
### -కుటుంబంలో విషాదఛాయలు



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన చకిలం మధు గుప్తా తల్లి కళావతి (70) అనారోగ్యంతో చికిత్స పొందుతూ కొద్దిసేపటి క్రితం తుది శ్వాస విడిచింది. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. ఆరోగ్యం విషమించడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. మృతురాలు కు భర్త రాజయ్య, ఇద్దరు కూతుర్లు, కొడుకు మధు ఉన్నారు.

## 4 కోడ్ లనురద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి
### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




హుజూర్నగర్ మే 13 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్నగర్ ఏ ఐ టి యుసి ఆధ్వర్యంలో మంగళవారం రోజు హుజూర్నగర్ సిపిఐ కార్యాలయంలో సమావేశం జరిగింది ఈ సమావేశంలో లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగం పైగా ఉన్న కార్మిక లోకానికి కేంద్రంలోనరేంద్ర మోడీ ప్రభుత్వం చట్ట సవరణ పేరుతో పెట్టుబడి వర్గానికి అనుకూలంగా బడా పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ వారు కనుసన్నల్లో ప్రభుత్వాలు నడుపుతూ కార్మిక చట్టాలను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వంపై నిరసనగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలని వారు కార్మికు లోకానికి పిలుపునిచ్చారు దేశంలో స్వతంత్రానికి ముందే అనేక హక్కుల సాధించుకున్నప్పటికీ నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుంది ఇలాంటి కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్న నరేంద్ర మోడీని వారి విధానాలకు నిరసనగా జరిగే సమ్మెలో కార్మికులు అందరూ వారి వారి పరిశ్రమల్లో కారా?నాలో సమ్మె నోటు ఇచ్చి సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొనాలని పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం కార్మిక హక్కులను కాపాడుకుందాం సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి అన్ని కార్మికుల పనికి పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్ ముడుసు పాపారావుబేజ్జం రమేష్ నరసింహారావుతదితరులు పాల్గొన్నారు



## అనాధ శిశువులకు ప్రభుత్వం అభయాస్త్రం ( క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్) ప్రారంభం

జమ్మికుంట మే 13 (వాయిస్ టుడే): జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం మంగళవారం జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ చందు, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి, తో కలిసి సంయుక్తంగా ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, మాట్లాడుతూ అనాధ శిశువులకు ప్రభుత్వం అభయమిస్తుందని పసి పిల్లల ప్రాణాలకు భరోసా కల్పిస్తుందని పురిటి బిడ్డలను ముళ్ళ పొదలు చెత్తకుండీల పాలు చేసేవారు కాస్త మానవత్వంతో ఆలోచించి ఊయల పథకాన్ని వినియోగించుకోవాలని పసిబిడ్డలను పడేయకుండా ఊయలలో వేస్తే ప్రభుత్వమే వారిని బాధ్యతగా పెంచుతుందని పిల్లలను నేరుగా నిర్వాహకులకు అప్పగించాలనుకునే వారు 94908 81098 నంబర్ ను సంప్రదించాలని ఊయల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, హుజరాబాద్, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డి డబ్ల్యూ డి ఓ జిల్లా అధికారి,పంజాల ప్రతాప్ గౌడ్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్, ఆరోగ్యశాఖ సిబ్బంది ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

వాయిస్ టుడే తొర్రూరు మే 13: మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పైండ్ల కేశమల్లు, చీకటయపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడకండి వెంకటయ్య, వడిచర్ల సోమ రాములు లు ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మంగళపల్లి మల్సూర్ కు రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడం వల్ల ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళ మండలాధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,చాపల బాబు రెడ్డి, దేవేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,గంజి ప్రసాద్ రెడ్డి, నాగిరెడ్డి, చిట్టిమల్ల మహేష్, సురేష్, నరేష్, కుమార్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి,అభిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి

వాయిస్ టుడే తొర్రూరు మే 13: దుర్గామాత ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయనున్నామని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని టీక్య తండాలో మంగళవారం దుర్గమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాతకు పూజలు నిర్వహించారు. తండావాసులు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని దేవతను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆగబోదని అన్నారు. తండాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో తండాల పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,జాటోత్ రవి నాయక్, మాలోత్ సునీత రాజేందర్, మెరుగు మల్లేశం గౌడ్,జాటోత్ మొగిలి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్,స్థానికులు జాటోత్ రాం లాల్ నాయక్, సురేందర్, శ్రీకాంత్, సాగర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ గా డాక్టర్ వాసా ప్రభాకర్



కోదాడ/ నడిగూడెం: మే13(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా,నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన డాక్టర్ వాస ప్రభాకర్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. హైదరాబాద్లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లో అసోసియేటు ప్రొఫెసర్ గా ప్రస్తుత%శీ% విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వాసా ప్రభాకర్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ కళాశాలల విద్యా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. 25 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన, కామర్స్ విభాగ అధిపతిగా, డిగ్రీ ఆన్లైన్ దోస్త్ డిగ్రీ ప్రవేశాల ప్రత్యేక సెంటర్ కోఆర్డినేటర్ గా గత నాలుగు సంవత్సరాలుగా సేవలు అందించారు, ఖైరతాబాద్ కళాశాల పరీక్షల విభాగ సహా అధిపతిగా మరియు అంతర్ విద్యారంగ కృషికి గుర్తింపుగా ప్రొఫెసర్ పదోన్నతి లభించింది. ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన డాక్టర్ వాస ప్రభాకర్ కు , రామాపురం వాసి ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు , గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 14 మే 2025

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఏఎంసీ చైర్మన్లు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా : రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఏఎంసి చైర్మన్లను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ బాయి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి లు కలిసి మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రుల క్వాటర్లో మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ మార్కెట్ కమిటీ పరిధిలలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు ఇప్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలవడానికి వెళ్ళిన చైర్మన్లను మంత్రి తుమ్మల నాగేశ్వరావు శాలువాలు కప్పి సన్మానించారు. మార్కెట్ కమిటీ పరిధిలో వరి ధాన్యం కేంద్రాల్లో వరి ధాన్యాన్ని తూకాలు వెసి వెంటది వెంట తమకు కేటాయించిన రైస్ మిల్లులకు పంపించే ఏర్పాట్లు పర్యవేక్షించి పూర్తి చేయాలని చైర్మన్ లకు సూచించారు.

ఈ సందర్భంగా అక్కడే ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలను చైర్మన్లు కలిసి వివిధ సమస్యలను వారు విన్నవించారు. వారి వెంట డైరెక్టర్ మహామ్మద్ ఖాజా, కాంగ్రెస్ నాయకులు షకీల్ ఉన్నారు.



## కన్నుల పండుగగా శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని ల కళ్యాణ వేడుకలు మంగళవారం కన్నుల పండుగ గా జరిగింది. ఎల్లమ్మ పట్నాలు, నాగెల్లి పెద్ద పట్నం వేశారు, పోతరాజులు సిద్దులు శ్రీ రేణుక ఏల్లమ్మ గుడి చుట్టు తిరుగుతూ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు, గావు పట్టె కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఓడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించి కానుకలు సమర్పించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణమహోత్సవంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నరసయ్య పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు మెండె శ్రీనివాస్ యాదవ్, శెట్టిపల్లి బాలయ్య, నాయకులు దత్తాద్రి గౌడ్, బండారి బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజయ్య, గౌడ సంఘం ప్రతినిదులు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఆలయంలో ప్రత్యేక పూజలు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మూట పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా పూర్ణహుతి ,చక్ర స్నానం, శ్రీ పుష్ప యాగం పూజా కార్యక్రమలతో పాటు స్వామి వారి శోభ యాత్ర గ్రామ పుర వీధులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పూర్ణ చంద్ర చార్యులు ఆలయ అర్చకులు శ్రీనివాస్, రమణ ఆలయం చైర్మన్ వెంకటేశ్వరరావు తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, విష్ణు, రమేష్, మధు, శేషు,రాజారెడ్డి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## అర్హులు మాత్రమే రేషన్ కార్డు కోసం దరఖాస్తులు సమర్పించాలి

### తహసిల్దార్ ఖయ్యు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం అధ్యక్షతన మీసేవ నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో 1.5 లక్షలు పట్టణాల్లో 2 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు మాత్రమే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని తాహసిల్దార్ ఖయ్యూం కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆదాయ పన్ను చెల్లింపు దారులు సొంత కారు ఉన్నవారు 3.5 ఎకరాల మాగాణి 7.5 ఎకరాల కంటే ఎక్కువ మెట్ట భూమి ఉన్నవారు రేషన్ కార్డు కోసం అనర్హులని అటువంటి వారు దరఖాస్తులు చేసుకోవద్దని సూచించారు. మీసేవ నిర్వాహకులు ఆహార భద్రత దరఖాస్తు తో పాటు దరఖాస్తుదారుని ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మరియు భూ ధ్రువీకరణ పత్రాలు జత చేసి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ గణేష్,ఆర్ ఐ లు పద్మయ్య దేవదాస్ మరియు తాసిల్దార్ కార్యాలయం మీసేవ ఆపరేటర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామ స్థాయిలో మున్నూరు కాపుల ఐక్యత చాటాలి

**రాజ్యాంగ బద్ధంగా రాష్ట్ర కమిటీ ఎన్నికలు**

**గ్రామ కమిటి సభ్యులకు ఓటు హక్కు**

**ఆగస్టు 30, 31 న అమెరికాలో**

**గ్లోబెల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహా సభ**

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవన్న**



కామారెడ్డి:
గ్రామ స్థాయిలో మున్నూరు కాపులు ఐక్యత చాటాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ నివాసంలో రాష్ట్ర ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల నిర్వహణ పై చర్చించి సూచనలు జారీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని దీంట్లో భాగంగా గ్రామస్థాయిలో కమిటీ సభ్యులకు కూడా మొదటిసారిగా ఓటు హక్కును కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో ఎన్నికల కార్య నిర్వహణ కమిటీ నియమించి వారి ద్వారా మండల, పట్టణ, గ్రామ కమిటి అధ్యక్ష, కార్యదర్శుల ఓటర్ ఐడి, జాబితాను సిద్ధం చేసి రాష్ట్ర ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల జాబితాలను రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ లు కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రభుత విప్ ఆది శ్రీనివాస్, గంగుల కమలాకర్ , రవిచంద్ర లకు జాబితా పరిశీలించి రిటైర్డ్ జడ్జి లతో 119 నియోజక వర్గాల్లో ఒకేరోజు బ్యాలెట్ పత్రాలతో ఎక్కడి కక్కడే ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఇందులో గ్రామస్థాయి సభ్యులకు ఓటు హక్కు కల్పించి సంఘం బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్నుకునేందుకు తెలంగాణలో 25వేలకు పైగా సంఘాల కమిటి సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొంటారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ త్వరలో చేపట్టబోయే కుల గణన సర్వేలో ప్రతి కాపులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. తప్పకుండా తమ పేరులో పటేల్ అని పెట్టుకోవాలని కోరారు. మున్నూరు కాపులు రాజకీయాల్లో రాణించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీలో ఉండి మెజారిటీ స్థానాలు విజయాలు సాధించి కాపుల సత్తా చాటాలన్నారు. ఆగస్టు 30, 31 తేదీలలో అమెరికాలో నిర్వహించే గ్లోబెల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహా సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్, పెట్టిగాడి అంజయ్య, కోశాధికారి కుంటి ఆంజనేయులు, యూత్ అధ్యకుడు క్రాంతి, వెంకట్రాజం, లింగం, శ్రీధర్, బీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ దేశాల సుందరీమణుల రాకకు గ్రేటర్ వరంగల్ ముస్తాబు



**-సుందరీమణుల రాక ఏర్పాట్లను ఖిలా వరంగల్‌లో పరిశీలించిన మేయర్, కలెక్టర్, కుడా చైర్మన్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ.**

**వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ ను సందర్శించనున్న వివిధ దేశాల సుందరీమణులు**

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 13 : మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు గ్రేటర్ వరంగల్ నగరానికి బుధవారం వస్తున్న సందర్భంగా మంగళవారం రాత్రి నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కుడా చైర్మన్ ఇనగాల మెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్. డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఖిలా వరంగల్ లో ఏర్పాట్లను పరిశీలించారు.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ప్రపంచ సుందరి పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని చారిత్రక, వారసత్వ, పర్యాటక ప్రదేశాల సందర్శనకు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు నగరానికి రానున్నారు.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రముఖ దేవాలయమైన వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించేందుకు రాజధాని నగరం హైదరాబాద్ నుండి బుధవారం వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హనుమకొండకు చేరుకుంటారు. ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న హైదరాబాద్ నుండి వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు నేరుగా హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు బుధవారం సాయంత్రం 4: 35 గంటలకు చేరుకుంటారు.

హరిత కాకతీయ వద్ద వివిధ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలుకుతారు.

బుధవారం సాయంత్రం 5:25 గంటలకు హెూటల్ హరిత కాకతీయ నుండి బయలుదేరి వేయి స్తంభాల గుడికి చేరుకుంటారు. అక్కడ ఆలయ సందర్శన అనంతరం సాయంత్రం 6:25 గంటలకు ఫోర్ట్ వరంగల్ కు బయలుదేరుతారు.

ఫోర్టు వరంగల్‌లో ఏర్పాటుచేసిన ఫ్లి మార్కెట్ ను సందర్శన, కాకతీయ శిల్పాల వద్ద ఫోటో షూట్, సౌండ్ అండ్ లైట్ , పెరిణి శివ తాండవం, రాణి రుద్రమ సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం 7:35 బయలుదేరి హరిత కాకతీయ హెూటల్ కు చేరుకుంటారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరి వెళ్తారు.

చారిత్రక నగరమైన వరంగల్ లోని ప్రముఖ దేవాలయమైన వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ ను ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శిస్తున్న నేపథ్యంలో వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం కానుంది. వరంగల్ నగరానికి సుందరీమణుల రాక నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

## నేడే ప్రపంచ సుందరీమణుల రాక

హనుమకొండ, వాయిస్ టుడే: మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు నేడు గ్రేటర్ వరంగల్ నగరానికి వస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ప్రపంచ సుందరి పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని చారిత్రక, వారసత్వ, పర్యాటక ప్రదేశాల సందర్శనకు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు రానున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రముఖ దేవాలయమైన వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించేందుకు రాజధాని నగరం హైదరాబాద్ నుండి బుధవారం వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హనుమకొండకు చేరుకుంటారు. ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న హైదరాబాద్ నుండి వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు నేరుగా హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు బుధవారం సాయంత్రం 4గంటల 35 నిమిషాలకు చేరుకుంటారు. హరిత కాకతీయ వద్ద వివిధ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలుకుతారు.



## రంగా సాయి పేటలో ఘనంగా హనుమాన్ పూజ..

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 13 వరంగల్ : నగరంలోని రంగశాయిపేటలో మంగళవారం ఘనంగా హనుమాన్ పూజ నిర్వహించారు. రంగశాయిపేటలోని కటికవాడలో హనుమాన్ మాలదారుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో భాగంగా వేద బ్రాహ్మణలు వెలిదే భార్గవ శర్మ గణపతి పూజతో హనుమాన్ పూజను ప్రారంభించారు. హనుమాన్ విగ్రహానికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పసుపు, కుంకుమ,చందనం, గంధం, విభూతి, పాలు, పండ్లు, తేనె, నారికేల, పంచదారలతో అభిషేకలు చేశారు. శ్రీరాముని, హనుమాన్ కీర్తనలతో ప్రాంతమంతా మార్మోగింది. భక్తి శ్రద్దలతో మాలదారులు హనుమాన్ చాలీసా పఠనం చేశారు.

జై శ్రీరామ్, విఠల విఠల అంటూ మాలదారులు నృత్యాలు చేసారు.

రావుల నవీన్, ప్రవీణ్, విరాట్, మహేష్, రుద్రాన్ష్ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మచ్చ కుమార్, కెంచ నరేష్, సూతరి గణేష్, ఆవునూరి రమేష్, పాకాల నాగరాజు, బాల కొమురయ్య, ఆర్ట్స్ ఎల్లయ్య, పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలదారులు, భక్తులు పాల్గొన్నారు..

# అర్హులు మాత్రమే రేషన్ కార్డు కోసం దరఖాస్తులు సమర్పించాలి

## అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా లబ్ధిదారులకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇసుకను తక్కువ ధరకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు విజ్ఞప్తి చేశారు.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు మండల తహసిల్దార్ ఇసుక తెచ్చుకోవడానికి కమర్షియల్ ఇసుక ట్రాక్టర్లకు పర్మిషన్ ఇస్తుందని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఇసుక పేరుతో ఫ్లెక్సీ కట్టి ట్రాక్టర్కు ముందు భాగంలో కనబడేలా కట్టుకోని ఇసుక తెచ్చుకోవాలని ఆయన కోరారు. ఇట్టి అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుమ్మాటి నరసయ్య మాట్లాడుతూ పలువూరి విజ్ఞప్తుల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చౌకగా తక్కువ ధరలకు ఇసుక లభించాలనే సదుద్దేశంతో పర్మిషన్లు ఇప్పించాలని జిల్లా కలెక్టర్కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి, పందర్ల లింగం గౌడ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ మల్లారెడ్డి గుర్రపు రాములు బండారి బాల్రెడ్డి, నంది కిషన్, మాజీ సర్పంచ్ పడిగెల రవీందర్ గుప్తా,ఏ ఏం సి డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, పొన్నాల తిరుపతిరెడ్డి, నాయకులు రోడ్డరామచంద్రం సిర్రం నాగరాజు యాదవ్ , చంద్రారెడ్డి గంట బుచ్చాగౌడు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మిరియాల్ కర్ చందు ఆజ్మీర రామ్ సింగ్ నాయక్ భూక్య నవీన్ నాయక్, భూక్య చందర్నాయక్ , సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.